Vol. I

No. 1

5th January, 1987.

(Monday)

15 Paush, 1908 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | Pages |
|---|---|
| Condolence Motions : | |
| re : Demise of Sri T. Anjaiah, former Chief Minister of Andhra Pradesh. | .. 1 |
| re : Demise of Sri M. Lakshmana Rao, Member of Andhra Pradesh Legislative Assembly. | .. 13 |
| re : Demise of Sri B.T. Pakeerappa, Member of Andhra Pradesh Legislative Assembly. | .. 14 |
| re : Demise of Sri V. B. Raju, former Member of Andhra Pradesh Legislative Assembly. | .. 14 |

PRINTED BY THE DIRECTOR ...
AT LEGISLATIVE ...

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : .. Sri G. Narayana Rao.

Deputy Speaker : .. Sri A.V. Suryanarayana Raju.

Panel of Chairmen ..
1. Sri C. Butchiah Chowdary.
2. Sri C. Ananda Rao
3. Sri K. Yerran Naidu.
4. Sri M. Rajaiah.
5. Sri P. Ramachandra Reddy.
6. Sri R. Ravindranath Reddy.

Secretary : .. Sri E. Sadasiva Reddy.

Deputy Secretaries : ..
1. Sri A.V.G. Krishna Mur[illegible]
2. Sri C. Venkatesan.
3. Sri N. Pattabhirama Rao.

Assistant Secretaries : ..
1. Sri P. Satyanarayana Sas[illegible]
2. Sri P.V.K.L.N.V. Raghav[illegible]
3. Sri V. V. Subrahmanyam.
4. Sri K.R. Gopal.
5. Sri T. Muralidhara Rao.
6. Sri V .V. Bhaskara Rao.
7. Sri S. Suryanarayana M[illegible]
8. Sri B.K. Rama Rao.
9. Smt. S.G. Sumitra Bai.
10. Sri A. Iswara Sastry.

f Reporter : .. Smt. M.V.S. Jayalaksh[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

First Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 5th January, 1987.

**The House met at three of the Clock.**

**(Mr. Speaker in the Chair)**

### Condolence Motions

Re : Demise of Sri T. Anjaiah, former Chief Minister of Andhra Pradesh.

Chief Minister (Sri N. T. Rama Rao):—Mr. Speaker, Sir, I move :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri T. Anjaiah, former Chief Minister of Andhra Pradesh and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker:—Motion moved.

శ్రీ ఎన్. టి. రామారావు: — అధ్యక్షా, ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి నాకు ఎంతో బాధగా వుంది. ఒక ఆదర్శమైన కార్మిక నాయకుడిని, ప్రజా మిత్రుడిని, ప్రతినిధిని ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్రానికి వన్నె తెచ్చిన మహానుభావుడిని కోల్పోయామనే నా పరిపూర్ణమైన బాధను, సంతాపాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేస్తున్నాను. ఆయన యదార్థనికి తన భౌతిక దేహాన్ని చాలించవలసిన వయస్సుకు రాలేదు. ఇంకా ఎన్నో సంవత్సరాలు వుండి ఒక ఆదర్శవంతమైన రాజకీయ వాతావరణాన్ని రాష్ట్రాభ్యుదయానికి కల్గించుటలో దోహదం చేస్తారనుకొంటే వారి మరణం ఒక పిడుగులాగ సంభవించింది. వారి భౌతిక కాయానికి దహన సంస్కారం జరుగుతున్నప్పుడు నేను అక్కడకు వెళ్లాను. ఆనాడు ఎంతో మంది ప్రజానీకము కుల, మత, వర్గ భేదం లేకుండా పెద్దవారు,

---

* An asterisk before the name indicates confirmation by the Member.



170—1

చిన్నవారు, కలవారు, లేనివారు అనే భేదం లేకుండా తమ ఆత్మీయున్ని, మిత్రున్ని, బంధువును తమ వారిని కోల్పోయినట్లుగా బాధకాగ్రింతులై ఉన్నారంటే వారు ఏ విధంగా అఖిల ప్రజానీకము తమ ప్రియతమ నాయకునికి నివాళు లర్పించారనేది తెలుస్తుందని సవినయంగా మనవి చేస్తున్నాను. ఒక పేద కుటుంబములో 1929లో జన్మించారు. టంగుటూరి అంజయ్యగా వారి పేరు వున్నప్పటికి పెద్దవారని భావించకుండా 6 అణాల కూలీగా ప్రప్రథమంగా ఆల్విన్ కంపెనీలో చేరి, చేసిన కృషిని, శ్రమ జీవనాన్ని మంచిపోకుండా ఎంత పై అంతస్థులోకి వచ్చినా మరచిపోకుండా వున్నారంటే వారిలో ఎంత మంచితనం, మానవత్వం జీర్ణించివుందో గమనించవచ్చు. వారి మరణానికి నా హృదయతప్త బాధా నివాళులర్పిస్తున్నాను. కాంగ్రెస్ విషయం వచ్చినపుడు ఒక ఉత్తమ, నిస్వార్థ నాయకుణ్ని కోల్పోయామని చెప్పక తప్పదు. స్వాతంత్ర్యోద్యమంలో వారికి వున్న సర్వస్వాన్ని ధారపోసి మన దేశానికి స్వాతంత్ర్యం కావాలి, నేను తొలుత భారతీయున్ని, తరువాతే ఆంధ్రప్రదేశ్ వాసిని అనే నినాదముతో ఆనాడు జైలుకు వెళ్ళారు; ఏవిధమైన కష్టాలు పడినప్పటికి భారత మాత ముద్దు బిడ్డగా ఋణాన్ని చెల్లించుకున్నారనేది తమకు తెలిసిన విషయమేయని సవినయంగా మనవిచేస్తున్నాను. 1957లో ప్రప్రథమంగా శాసనసభ్యుడిగా ఎన్నికయినారు. 1972లో పి. వి. నరసింహారావుగారి మంత్రివర్గములో కార్మికమంత్రిగా పని చేశారు. గత జీవితాన్ని మరచి పోకుండా కార్మికుల సంక్షేమానికి కృషి చేసే మహత్తరమైన అవకాశం అంజయ్యగారికి వచ్చింది. అహరహం కార్మిక సంక్షేమానికి కృషి చేసినది వారి జీవితం చూసినపుడు వ్యక్తమవుతుంది. వెంగళ రావుగారి మంత్రివర్గములో కార్మికమంత్రిగా పనిచేశారు. 1974లో కేంద్ర కార్మిక మంత్రిగా ఉండి, తెలుగుజాతి ఔన్నత్యాన్ని, గౌరవాన్ని ఇనుమడింప చేసి జాతీయ దృక్పథంతో కార్మికలోకానికి సేవ చేసి ఎంతో ఉదాత్తముగా వ్యవహరించారు. ఎన్నటికీ మరచిపోలేని పద్ధతిలో సేవ చేశారు. 1980లో వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినారు. వెనుకబడిన వర్గాలకు, కార్మిక శాఖకు ఒక క్రొత్త ఊపిరి వస్తుంది, మా మనిషి ముఖ్యమంత్రి అయినాడు అని ఎంతో ఉత్సాహంతో అభినందించి వారి సేవను ఆశించడం జరిగిందని వ్యక్తము చేస్తున్నాను. వారు మంత్రిగా వున్నప్పటికి ఎంతో మహత్తరమైన, నిరాడంబర వ్యక్తిగా కృషి చేశారు. ఒకసారి మా అమ్మాయి పెళ్ళికి పిలువడానికి వారింటికి వెళ్ళాను. నేను అప్పుడు రాజకీయాలలో లేను. వారు కేవలం బనీను, లుంగీ వేసుకొని వున్నారు. రామారావుగారూ, మేడ మీదకు రండి అని సాదరంగా ఆహ్వానించి మాట్లాడిన విషయాన్ని నేను ఇప్పటికీ మరచిపోలేకపోతున్నాను. సామాన్య వ్యక్తిగా తమ జీవితం ఆఖరివరకు రాష్ట్ర శ్రేయస్సుకు తమ జీవితాన్ని అంకితం చేశారనే మహత్తర విశేషాన్ని వారి విషయంలో ప్రస్తావించక తప్పదు. 1984లో తిరిగి రెండవసారి కేంద్రములో కార్మికశాఖామాత్యులుగా నియమితు లవడం ఎంతో ముదావహమైన విషయం. ముందు కేంద్ర మంత్రిగా నియమితు

లైనప్పుడు ఎంతో పట్టుదలతో నిస్వార్థ కృషి చేయడంవల్ల మరల రెండవసారి మంత్రి పదవిని స్వీకరించడం జరిగిందని మన వారు గర్వపడ్డారు. వారు అటువంటి మహనీయులని సవినయంగా మనవి చేస్తున్నాను. అంతకంటె ముఖ్యమైన విషయం, ఒక మంత్రిగానే కాకుండా ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి పదవిని నిర్వహించి పవిత్రతను తెచ్చారనే విషయాన్ని ఆలోచించినప్పుడు దాని విషయంలో మనమందరం గర్వించతగిన విషయంగా సవినయంగా మనవి చేస్తున్నాను. ఈర్ష్య, అసూయ, ద్వేషాలకు అతీతమైన వ్యక్తిగా, మంచి తనముతో మూర్తీభవించిన మహనీయులు వారు. వారు ఈనాడు మన మధ్య లేనందుకు నేను ఎంతో బాధ పడుతున్నాను, మన రాష్ట్రానికి మంచి జరిగినపుడు ప్రజలకు మంచి జరుగుతున్నపుడు తాను ఎంతో ఆనందిస్తున్నట్లు అనేకసార్లు చెప్పిన విషయం తెలుసు. రామారావుగారూ ముందుకు సాగిపోండి, మీ ఉద్యమానికి ఎంతో సంతోషిస్తున్నానని చెప్పినందుకు నేను నా ప్రత్యేకమైన అభినందన చెబుతున్నాను. కేవలం ప్రతిపక్ష ప్రజా ప్రతినిధిగా, కార్మిక నాయకుడిగా వుండి నిస్వార్థ మనస్సుతో అభినందించారు. నేను మామూలు మానవుణ్ణి, వయస్సులో నేను పెద్దవాడిని కావచ్చు. నాకు రాజకీయ అనుభవము లేదు, ఎన్నటికీ మరచిపోలేని మహనీయమైన విషయంగా మనవిచేస్తున్నాను. ఎంతో మంచి జరగాలి, రాష్ట్రాభివృద్ధి జరగాలని నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంలో వారు మరణించినందుకు నా బాధను వ్యక్తం చేస్తూ నా ప్రభుత్వం తరపున, నా తరపున వారి కుటుంబానికి సానుభూతిని తెలియ చేస్తున్నాను. వారి ఆత్మ శాంతించాలని నివాళులర్పిస్తున్నాను. అంజయ్యగారి సంతాప తీర్మానంపైన నా భక్తి భావాన్ని ప్రదర్శించడానికి అవకాశం కల్గించి నందుకు నా ధన్యవాదాలు తెల్పుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్షా కీ. శే. అంజయ్యగారు ఈనాడు మాలో లేనందుకు కాంగ్రెస్ పార్టీకి అపారమైన నష్టం కల్గిందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వెలిబుచ్చిన భావాలతో ఏకీభవిస్తున్నాను. అంజయ్యగారు మెదక్ జిల్లా, సంగారెడ్డి తాలూకా భానూరు గ్రామంలో 5 ఏప్రిల్ 1929 నాడు జన్మించారు. సామాన్యమైన కర్షక కుటుంబములో జన్మించి కార్మిక నాయకుడిగా శాసన సభ్యుడిగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎ. ఐ. సి. సి. జనరల్ సెక్రటరీ వుండి మన రాష్ట్రానికి, దేశానికి ఎనలేని సేవ చేశారు. 3–10 p. m.
వారు విద్యార్థిగా వున్న దశలోనే చదువుకునే వయసులోనే రాజకీయాలలో పాల్గొని క్విట్ ఇండియా మూమెంట్‌లో పాల్గొన్నారు. అప్పుడే వారు ఆల్విన్ కంపెనీలో కార్మికుడుగా చేరి, అక్కడ యూనియన్ స్థాపించి ఆ యూనియన్‌కు అధ్యక్షుడుగా వుండటమే గాక 52 నుండి 58 వరకూ ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర శాఖకు అధ్యక్షులుగా కూడా వున్నారు. తాను పైకి వస్తున్నాడు అనే భావం కాకుండా ఎంతమందిని పైకి తీసుకువచ్చారు. రాజకీయాలలోకి ఎంతమందిని ఇంట్రడ్యూస్ చేశారనేది గమనిస్తే ఈనాడు మంత్రులుగా, శాసన సభ్యులుగా,

పార్లమెంటు సభ్యులుగా వున్నవారిలో ఎంతోమందిని వారు ప్రోత్సహించారు. వారు మంత్రిగా వున్నప్పుడుగాని, ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గాని, కేంద్ర మంత్రిగా వున్నప్పుడు గాని, ఎ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరిగా వున్నప్పుడు గాని వారి వద్దకు ఎవరు వెళ్ళినా ఎవరినీ నిరాశపరచకుండా అందరితోనూ మాట్లాడే వారు. గంట ఆలస్యం అయివుండవచ్చు, రెండు గంటలు ఆలస్యం అయివుండ వచ్చు పని జరిగినా జరుగక పోయినా వచ్చిన వాలందరితో మాట్లాడేవారు. పని కాకపోయినా వారిని కలిసి మాట్లాడాను అనే తృప్తి ప్రతి వారికి కలిగేది. అంజయ్యగారితో నాకు 30, 35 సంవత్సరాల నుండి పరిచయం వుంది. వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, కేంద్ర మంత్రిగా వున్నప్పుడు ఎంతో సేవ చేశారు. మన రాష్ట్రప్రజలంటేనే కాదు, మేము ఢిల్లి వెళ్ళినప్పుడు చూశాము, బీహారు నుండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు ఎంతోమంది వారిని కలుస్తు వుండే వారు. ఎవరు వచ్చి వారిని కలవాలన్నా చాలా ఈజీ ఎప్రోచ్ వుండేది. సామా న్యుడు సైతం ఇబ్బంది లేకుండా కష్టం లేకుండా వారిని కలవటానికి వీలయ్యేది. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా తాను అరణాల కూలి అని చెప్పు కొనే వారు. నాకు ఒక సంఘటన గుర్తుకు వస్తున్నది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా, నేను ఇండస్ట్రీస్ మినిష్టరుగా వున్నప్పుడు నరేంద్రగారు ఆల్విన్ యూనియన్‌కు అధ్యక్షులుగా వుండేవారు. అప్పుడు ఆల్విన్‌కు అజిత్‌సింగ్‌గారు మేనేజింగ్ డైరెక్టరుగా వుండేవారు. యూనియన్ అధ్యక్షులుగా వుండీ నరేంద్ర గారు కొన్ని డిమాండ్స్‌ను మా ముందుకు తీసుకువచ్చారు. వాటిని చూసి నేను అజిత్‌సింగ్ వారు వాటిని ఆమోదిస్తే ఆల్విన్‌కు నష్టం వస్తుందని చెప్పాము. నరేంద్రగారు తెలివిగలవారు. వారు మా ఇద్దరినీ కాదని డైరెక్టుగా అంజయ్య గారిని కలిశారు. ఈ యూనియన్‌ను మీరు స్థాపించారు. ఈ యూనియన్‌కు మీరు మొదటి అధ్యక్షులు, ఈ డిమాండ్స్ మీరు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కాకపోతే మరెప్పుడు తీరతాయి అని అడిగారు. అంజయ్యగారు మీ డిమాండ్స్ ఏమిటి అని అడిగారు. అన్నీ విన్న తరువాత మీరు అడిగిన దానికన్నా 25 పర్సెంటు ఎక్కువ ఇస్తున్నాను అని అంజయ్యగారు చెప్పారు. అది బి.జె.పి. కి చెందిన యూనియన్ వారిని ఎంకరేజ్ చేస్తే వారు బలవంతులవుతారు అనే పార్టి భావాలు లేకుండా కార్మికులు నా సోదరులు వారికి లాభం కలగాలి అనే భావంతో వుండేవారు. ముఖ్యమంత్రిగారు అంజయ్యగారి గురించి చక్కని భాషలో వివరంగా మాట్లా డారు ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. అంజయ్య గారి జ్ఞాపకార్థం ఏదైనా ఒక యిన్‌స్టిట్యూట్ కాని, మరేదైనా కాని స్థాపిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. అంజయ్యగారి ఆత్మకు శాంతి కలుగాలని వారి కుటుంబ సభ్యులకు నా సంతాపం తెలియచేస్తు ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:— ఇప్పుడు బాగారెడ్డిగారు ప్రస్తావించారు కనుక చెప్పడం ధర్మం అని అనుకుంటున్నాను. అంజయ్యగారు ఒక పార్టీకి చెందిన వారు కారు. వారు ఒక వ్యవస్థకు చెందిన వారు కారు. వారు

మహానాయకులు, వారి జ్ఞాపకార్థం చిరస్థాయిగా వుండేటట్లు అందరూ సముచితమైన నిర్ణయం ఏది చేసినా అందుకు నేను సిద్ధంగా వున్నాననీ, అందుకు పూర్తిగా ప్రయత్నిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):—అధ్యక్షా, ఇంత తొందరగా అంజయ్యగారి మరణానికి సంతాపం తెలిపే సమయం వస్తుందని అనుకోలేదు. అంజయ్యగారు బాగా ఆరోగ్యంగా వున్నారని అనుకున్నాను. అంజయ్యగారు మంత్రిగా, ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేను ఇక్కడ సభ్యునిగా వున్నాను. వారు ఏ పదవిలో వున్నా వారిలో మెచ్చుకోదగిన గుణం వారు నిష్కపటి. ఏదైనా మనసులో వుంటే ముఖంమీద అనేవారు కాని మనసులో ఒకటి, బయట ఒకటి మాట్లాడేవారు కాదు. వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జరిగిన ఒక సంఘటన గురించి చెబుతాను. వారు పంచాయతీ ఎన్నికలు జరిపారు, ఖమ్మం సమితి వైస్ ప్రెసిడెంట్ ఎన్నికకు వారు 8 మంది ఎమ్.ఎల్.సి. లకు నామినేట్ చేశారు. అలా పంపడం మంచిది కాదు, వైస్ ప్రెసిడెంటు కూడా ఇంకొకరికి రాకుండా చేయడం అన్యాయం కదా, అలాంటప్పుడు ఎన్నికలు ఎందుకు పెట్టారు అని మేము వెళ్ళి అడిగితే అక్కడ ఎవరో చంపాలంట కదా, నాకు కోపం వచ్చింది. అందుకు పంపాను అన్నారు. అది యదార్థం కాకపోతే కొట్టేస్తాలే అని అన్నారు. మనసులో వున్న మాటను బయటకు చెప్పే స్వభావం వారిది. పార్లమెంటు ఎన్నికలలో శివశంకర్ లాంటి వాళ్ళు భయపడితే అంజయ్యగారు నిలబడి గెలిచారంటే వారిపై ప్రజలకు ఎంతటి సానుభూతి వున్నదో రుజువు అయింది. మన రాష్ట్రం ఒక మంచి నాయకుని కోల్పోయింది. వారి ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరపున సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, టి. శే. అంజయ్యగారు మాజీ హైదరాబాదు సంస్థానములో స్వాతంత్ర్య పోరాటం నుండి ఈ నాటి వరకు అంటే మరణించేవరకు ఆ నాడు హైదరాబాదు సంస్థానములో, తరువాత హైదరాబాదు, ఆంధ్ర ప్రదేశ్ లలోని రాజకీయాలలో చెరగని ముద్ర వేసినటువంటి అత్యంత ప్రధానమైనటువంటి రాజకీయ కార్యకర్త. అంజయ్యగారి గురించి ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రతి మాటతో ఏకీభవిస్తున్నాను. దాని సారాంశం అయిన ప్రజల మనిషి కొంతమంది, విద్యావంతులు, మేధావులు, సిద్ధాంతాలు వంటించి బ్రహ్మాండమైన ఆలోచన చేసి మేధావులుగా పరిగణించబడి తరువాత ప్రజల మనిషిగా వస్తారు. అంజయ్యగారికి డిగ్రీలు లేవు, సిద్ధాంతపరంగా చదివినవారు కాదు. సామాన్య ప్రజల నుండి వచ్చి ప్రజల మాటలు మాట్లాడుతూ సామాన్య ప్రజల భావనే వుపయోగిస్తూ సామాన్య ప్రజల హృదయాలను ఆకట్టుకొని పైకి వచ్చినవారు. అనేక మంది డిగ్రీలు పుచ్చుకున్న వారికంటే విజ్ఞతను సంతరించుకున్న ధన్యుడు అంజయ్యగారు అని మనవి చేస్తున్నాను. అంజయ్యగారితో మా పార్టీకి అనేక సందర్భాలలో అభిప్రాయబేధాలున్నప్పటికీ—ఆయన ఆల్విన్‌లో కార్మికుడుగా 3-20 p. m.

వున్నప్పుడు అనేక సందర్భాలలో సన్నిహిత సంబంధం వుండడం, 40 సంవత్సరాల సుదీర్ఘ కాలములో వ్యక్తిగతంగా ఆయనతో నాకు పరిచయం వుండడం, యిద్దరం కలసి 57లో శాసన సభకు ఎన్నుకోబడడం జరిగింది. వారు అనాటి నుండి అనేక పదవులను అలంకరించారు. ప్రతిసారి కూడ వారికున్న ఆకర్షణను పోగొట్టుకోకుండా నిలబెట్టుకున్నారు. ఆయన గుణగణాల గురించి చెప్పాలంటే ఆయన ఎప్పుడూ సామాన్యుల గురించే ఆలోచించే వారు. రాజకీయ పార్టీలలో వున్న వారు ముఠా తగాదాలు కట్టినప్పటికీ, ఆయన పార్టీలకు అతీతంగా వుండి పని చేసే వారు. సమయం వచ్చినప్పుడు ప్రజల ఒత్తిడి వచ్చినప్పుడు పార్టీ రాజకీయాలకు అతీతంగా వుండి పని చేయడానికి శక్తి కలిగినవారు ఆయన. అటువంటివారు యీనాడు లేకపోవడం కాంగ్రెస్ పార్టీకే లోటు కాదు, యిక్కడి రాజకీయాలకు కూడ లోటు అని భావిస్తున్నాను. మా పార్టీ అనేక సందర్భాలలో ప్రజల సమస్యల పరిష్కారానికి వారి సహాయం తీసుకున్న అనుభవాలు వున్నవి. వారి మరణం పట్ల మా పార్టీ తరఫున ప్రగాఢమైనటువంటి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా తప్పనిసరిగా అంజయ్యగారి పేరు చిరస్థాయిగా వుండడానికి ఏదైనా పద్ధతిని ఆలోచించాలని, అది విజయవంతం కావాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, శ్రీ టంగుటూరి అంజయ్యగారి మరణం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు, యీ రాష్ట్రానికే తీరని లోటుగా మా పార్టీ భావిస్తున్నది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పటికీ, మేము విద్యార్థి దశలో వున్నప్పుడు సన్నిహితంగా వుండేవారు. సమస్యల పరిష్కారానికి వారివద్దకు వెళ్ళే వారము. అంజయ్యగారు ఎప్పుడు కూడ పత్రికలవారితో మాట్లాడినప్పుడు వారు తమ ప్రభుత్వ విధానాలు చెప్పినప్పుడు కూడ చక్కటి తెలంగాణా భాషలో చెప్పేవారు. ఆ తెలంగాణా భాషలోనే పత్రికలవారు వ్రాసేవారు. అటువంటి ప్రత్యేకతను సంతరించుకున్నవారు అంజయ్యగారు. అంతేకాదు, ఈ రాష్ట్రములో అతి సామాన్యుడు, ఒక కార్మికుడు ఆరు అణాలు సంపాదించే కార్మికుడు యీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమంత్రి కాగలుగుతారని తమ మంచితనం ద్వారా నిరూపించుకున్నారు. ఈ రాష్ట్రములో చాలా సంవత్సరాలు పంచాయతీ ఎన్నికలు జరుగనప్పుడు అంజయ్యగారు ధైర్యంగా ఎన్నికలు జరిపి రాష్ట్రములో ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించారు. అంతేగాకుండా వారి ప్రభుత్వ విధానాన్ని ఎంత చమత్కారంగా చెప్పేవారో ఉదాహరణ చెబుతాను. పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు పార్టీపరంగా జరుగలేదు. ఎన్నికలు అయిన తరువాత గెలిచినవారిలో అత్యధికులు మావారు అన్నారు. ఏ విధమైన తర్జనభర్జనలు లేకుండా ప్రభుత్వం సాగిపోయింది. ఏ అహంకారం లేకుండా ప్రభుత్వ విధానాల గురించి చెప్పగలిగేవారు.

ఆ విషయం యీనాడు ఎవరు మరచిపోలేరు. వారు అజాతశత్రువుగా వుండినారు. పాపం అంజయ్య అనే సానుభూతిని ప్రతివారినుండి ఒక ముఖ్యమంత్రిగా వున్నప్పటికీ కూడ వారు పొందారు. దురదృష్టవశాత్తు యీనాడు కేంద్రములో, భారతదేశానికి ప్రధానిగా వున్న అత్యధిక మెజారిటీ సంపాదించిన శ్రీ రాజీవ్ గాంధీగారు కూడ సెక్యూరిటీ లేకుండా మూవ్ అయ్యే పరిస్థితి లేదు. దేశ పరిస్థితి ఆ విధంగా వుంది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సెక్యూరిటీ ఏర్పాట్లు ఉన్నవా లేదా అనేది అనుమానం. అంజయ్యగారి గృహములో గాని సెక్రటేరియట్‌లో గాని ఎవరైనా ఎలాంటి చీటి పంపకుండా లోపలకు పోయినా వారితో ఆయన చర్చించేవారు. బయట చాలామంది వుంటే అంజయ్యగారు బయటకు వచ్చి వారి సమస్యల గురించి మాట్లాడేవారు. ఆ గొప్పతనం వారికే వుండినది. వారికి శత్రువులు అనేవారు ఎవరూ లేకుండిరి. వారు కూడ ఎవరిపైన ఎలాంటి ద్వేషం పెట్టుకునేవారు కాదు. అంజయ్యగారి మృతిపట్ల భారతీయ జనతా పార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

*శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్):—అధ్యక్షా, కీ.శే. అంజయ్య గారు నిజంగా ప్రజల మనిషి. పార్టీ ఏమైనప్పటికీ ఆయన ప్రజల మనిషి. అట్టడుగున వున్న పేద జనాన్ని పైకి తీసుకురావాలనే తపన ఆయనకు వుండేది. సమాజములో పేదలకు ఏదైనా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి సహాయ పడాలనే తపన పడే వ్యక్తి ఆయన. వారు కార్మిక రంగములో రాజకీయ రంగములో ఆరితేరినటువంటి వ్యక్తి. నిజంగా ఆయన బాగా చదువుకోక పోయినా రాజకీయంగా అనుభవం గడించి ముఖ్యమంత్రి వరకు ఎదగడం సామాన్య కార్యకర్తలకు ప్రోత్సాహాన్ని కలిగిస్తుంది. ఈ దేశములో ఎవరైనా ముఖ్యమంత్రి కాగలుగుతారు అనే ఆశను అంజయ్యగారు కల్పించారు. నిజంగా వారు ప్రజల పట్ల కార్మికులపట్ల చూపించిన శ్రద్ధ విషయం చూస్తే వారు కార్మికశాఖ మంత్రిగా వున్నప్పుడు కేంద్రములో గాని రాష్ట్రములో గాని యిండస్ట్రీస్‌కు సంబంధించి కార్మికులకు సంబంధించిన చాలా చట్టాలను బిల్లులను తీసుకువచ్చారు కార్మికుల కొరకు చాలా చట్టాలను తీసుకువచ్చారు. ఏ రాష్ట్రములోని లేని విధంగా యీ రాష్ట్రములో ట్రేడ్ యూనియన్స్‌లో నాయకత్వాన్ని సీక్రెట్ బ్యాలెట్ ద్వారా నిర్ణయించాలనే పద్ధతిని ప్రవేశపెట్టిన ఘనత అంజయ్యగారికే దక్కింది. వారు లేబరు మినిష్టరుగా వున్నప్పుడు ఆ పద్ధతిని ప్రవేశపెట్టారు. దానివల్ల ట్రేడ్ యూనియన్స్‌లో వున్న తగాదాలు పరిష్కారం అయినవి. అలాగే వారు ఢిల్లీకి పోయిన తరువాత చట్టాలలో మార్పులు తీసుకువచ్చి కార్మికులకు సహాయపడ్డారు. దురదృష్టవశాత్తు నేను ముషీరాబాదు నియోజకవర్గములో వారితో పోటీపడే సమయం వచ్చింది. నేను గెలిచిన తరువాత వారి వద్దకు పోయి క్షమించాలి, మా పార్టీవారు మీతో నన్ను పోటీగా పెట్టారు, ఏమీ అనుకోవద్దు అంటే, నరసింహారెడ్డి,

రాజకీయాలలో అదితప్పదు, నేను ఏమీ అనుకోను అని వారు చెప్పారు. ఓడిపోయినందుకు మొదట బాధపడినా, ఢిల్లీకి పోయి తరువాత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావడంవల్ల మేము సంతోషపడ్డాము. అంజయ్యగారు ప్రజల మనిషి. పాపం అంజయ్య అనే వ్యక్తితో
·30 p.m. సికింద్రాబాద్ నియోజకవర్గంనుంచి పార్లమెంటుకు ప్రజలు గెలిపించారు. ప్రజల మనుషులుగా చెలామణి కావడానికి మనమందరం ఆయన చూపించిన మార్గాన్ని అవలంభించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మా జనతా పార్టీ తరపున వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Dr. Md. Vizarath Rasool Khan (Asifnagar):—Sir, T. Anjaiahjee was a great leader and in his death, the nation has lost a great leader and particularly the people of Andhra Pradesh. He was a soft spoken man with pleasing attitude.

As Chief Minister, he had evinced keen interest in the development of the old city and he has established the Quli Qutub Shah Development Authority. He had started the road widening programme in the city.

I had lot of affection for him as he was my M.P. Now I request the Government to fulfill his wish by paying more attention to old city problems.

I convey my heartfelt condolences to the members of the bereaved family.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట్) :—అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీ అంజయ్య గారు ప్రముఖ జాతీయవాది మరియు కార్మిక శ్రేయోభిలాషే కాకుండా కార్మిక నాయకుడు కూడా. చాలా చిన్న స్థాయినుంచి స్వయంకృషి ద్వారా రాజకీయాలలో ఉన్నత శిఖరాలను అందుకున్నారు. 1972 నుంచి ఆయనతో నాకు ప్రత్యక్ష పరిచయం వుంది. కార్మికుల తగాదాలలో రాయభారాలు, సంప్రదింపులు జరపడం, అఖిలపక్ష సమావేశాలలో వారితో సంప్రదించడం జరుగుతూ వచ్చింది. రాజకీయంగా సిద్ధాంతరీత్యా మాకు వారికి బేధాభిప్రాయాలు వున్నా ప్రజల సమస్యల విషయంలో ఆలోచించగల స్వభావం ఉన్న మనిషి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొన్ని సంఘటనలు జరిగాయి. అప్పుడు ఆయనకు విమానాశ్రయంలో జరిగిన అవమానం వల్ల మొత్తం తెలుగు ప్రజలలో పాపం అంజయ్య అని ప్రచారం వచ్చింది. ఆ మాట ప్రజలందరినోట వినిపించింది. వారి అకాల మరణానికి మా పార్టీ తరపున విచారాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్) :—అధ్యక్షా, కీర్తి శేషులు శ్రీ అంజయ్యగారు నన్ను కార్మిక రంగంలోకి, రాజకీయ రంగంలోకి తీసుకొని వచ్చిన వ్యక్తి అని మీకు తెలుసు. శ్రీ అంజయ్యగారు భానూరు అనే గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన చిన్నతనంలో తండ్రి చనిపోయారు. అప్పుడు ఈయన ఆ ఆస్తికి వారసుడు అవుతారని, అందువల్ల యితనిని చంపాలని బంధువులు ప్రయత్నం చేస్తున్నారని తల్లికి తెలిసింది. అప్పుడు ఆమె తన కొడుకును తీసుకొని హైదరాబాద్ నగరానికి రావడం జరిగింది. అసలు అంజయ్య గారి పేరు రామకృష్ణారెడ్డి. ఆ రామకృష్ణారెడ్డి పేరు ఉంటే తన బంధువులు పేరు తెలుసుకొనివచ్చి చంపుతారనే భయంతో తల్లి పేరు మార్చి అంజయ్య అనే పేరు పెట్టింది. ఆ తల్లి అతనిని ఎంతో కష్టపడి పెంచింది. ఆయన పెద్దగా అయినతరువాత ఆల్విన్‌లో 8 అణాల కూలీగా పని చేసారు. ఈ విషయం ఆయనే స్వయంగా చాలా సందర్భాలలో తెలియజేసారు. ఆల్విన్‌లో కార్మికుడుగా చేరి కార్మికులతో సంబంధాలు పెట్టుకొని ఐ.ఎన్.టి.యు.సి.ని ఏర్పాటుచేసి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. ఆయ్యూరు నుంచి 1957 లో శాసన సభ్యుడిగా ఎన్నిక అయినారు. 1967 లో ముషీరాబాదు నుంచి శాసన సభ్యుడిగా ఎన్నిక అయ్యారు. తరువాత శ్రీ పి.వి. నరసింహారావు గారి మంత్రివర్గంలో కార్మిక మంత్రి అయినారు. యూనియన్లలో ఎన్నికల సందర్భంలో గొడవలు జరుగుతూ ఉండడంవల్ల కార్మికులలో ఐక్యత ఉండాలనే ఉద్దేశంతో రహస్య ఓటింగు పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. దానివల్ల కార్మికులు శాంతియుతంగా ఉండడం జరుగుతున్నది. ఆయన కార్మిక మంత్రిగా ఉండి కార్మికులకు ఎంతో సేవ చేసారు. 1978లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక అయినతరువాత కేంద్రంలో మంత్రి అయినారు. మా ప్రియతమ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధిగారు 1977లో ఓడిపోయినప్పుడు కూడా శ్రీ అంజయ్య గారు ఆమె పక్షానే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలినప్పుడు అంజయ్యగారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శ్రీమతి ఇందిరా గాంధీగారి పక్షాన ఉన్న సంగతి అందరికీ తెలిసినదే. ఆమెకు పార్టీలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆమె మా నాయకురాలు అని అంజయ్యగారు చెప్పారు. 1980 లో ఆయన కేంద్ర మంత్రి అయి తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇక్కడకు వచ్చారు. అప్పుడు ఆయన క్యాబినెట్‌ను అంతా ఎయిర్ బస్ అనేవారు. ఆ ఎయిర్ బస్‌లోనే నేను, డాక్టరు వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు, చంద్రబాబు నాయుడు, శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి గారు మొదలైన వారందరం మంత్రులుగా పని చేసాము. ఆయన మంత్రి పదవి యిచ్చినతరువాతనే మాకు గుర్తింపు రావడం జరిగింది. కేంద్రంలో ఆయన కార్మిక మంత్రి అయినతరువాత 750 రూ.ల నుంచి 2,500 రూ.ల వరకు జీతం ఉన్నవారికి బోనస్ యివ్వాలనే నిర్ణయం చేయడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంచాయతీ రాజ్ వ్యవస్థలో జిల్లాపరిషత్‌లలో హరిజనులకు రిజర్వేషను ఉండాలని నిర్ణయం చేయడం జరిగింది. నెల్లూరుకు, రంగారెడ్డికి, చిత్తూరు జిల్లాకు రిజర్వేషను చేయడం

జరిగింది. హరిజనులకు, గిరిజనులకు పట్టాలు యివ్వాలని, బలహీన వర్గాలకు ఇళ్ళు కట్టించాలని ఎంతో కృషి చేసారు. హైదరాబాద్ నగరాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దాలనే కార్యక్రమంలోనే రోడ్లు వెడల్పు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఎవరైనా ప్రజలు ఆయనను కలుసుకోవాలని అంటే వెంటనే పర్మిషను ఇచ్చేవారు. వారు తమ కష్టసుఖాలను చెప్పేవారు. ఆయన చేసే సహాయం చేసేవారు. మా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ బాగారెడ్డిగారు చెప్పినట్లు శ్రీ అంజయ్యగారి విగ్రహ ప్రతిష్ట చేయడం కాని వారి పేరున ఒక ఆడిటోరియం కాని నిర్మిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలనికోరుతున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (వాయల్పాడు):—అధ్యక్షా, కీర్తిశేషులు అంజయ్యగారు సామాన్య కుటుంబంలో పుట్టి కేంద్ర మంత్రివర్గంలో సభ్యుడి స్థాయి వరకు ఎదిగిన మనిషి. రాజ్యాంగ రీత్యా మామూలు కుటుంబంలో పుట్టి, కార్మికుడిగా ఉండి, అంత ఉన్నతమైన పదవులు అలంకరించడానికి ఏవిధంగా రాజ్యాంగం వీలు కల్పించిందో అందుకు అంజయ్యగారు నిదర్శనం. స్వాతంత్ర్య యోధుడుగా, కార్మిక నాయకుడిగా, కార్మిక మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్రంలో మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించిన మహానుభావుడు అంజయ్య గారు. ఆయన మంత్రివర్గంలో నేను కూడా ఉండడం జరిగింది. ఎప్పుడైనా సమస్యలు చర్చించేప్పుడు, మేము మాట్లాడే సమయంలో అపోజిషన్ లీడర్ కెపాసిటీలో ఉన్నవాడు మాట్లాడుతున్నట్లుగా మాట్లాడే వారు. ఈ రాష్ట్రంలో సహకార సంస్థలకు ఎన్నికలు జరిపించడంలో అతి శ్రద్ధ వహించి సహకార సంస్థలకు ఎన్నికలు జరిపించారు. పంచాయితీ సంస్థలకు, జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరిపించారు. మొట్టమొదటి సారి భారతదేశంలో పంచాయితీరాజ్ సంస్థలలో రిజర్వేషన్సు పెట్టిన ఘనత కీర్తిశేషులు అంజయ్యగారికి వస్తుంది. సమితిలలో రిజర్వేషన్సు, జిల్లాపరిషత్తులలో రిజర్వేషన్సు, పంచాయితీలలో రిజర్వేషన్సు చేశారు. ఇలా రిజర్వేషన్సు చేయడమే కాకుండా కొంతమంది హరిజన సర్‌పంచ్‌లు వచ్చి, మమ్మల్ని సర్‌పంచ్‌లు చేశారు, మా జీవనభృతికి ఎట్లా అని అడిగితే, ఎంతో ఉదారంగా వంద రూపాయలు తీసుకోండి అని ఆర్డర్సు వేశారు. అన్ని సంస్థలు అంత ఉదారంగా పని చేయాలి, ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేయాలి అనుకున్న నిజమైన ప్రజాస్వామ్య వాది అంజయ్యగారు. సహకార సంస్థలలో సీక్రెట్ బ్యాలట్ పెట్టిన ఘనత కూడా వారిదే. హుస్నాబాద్‌లో ఒక సమావేశం ఉంటే అక్కడికి అంజయ్యగారు యాదగిరి హెలికాప్టర్‌లో రావడం జరిగింది. బ్రహ్మాండమైన వర్షం పడింది హెలికాప్టర్ క్రిందికి దింపమని పైలట్‌తో అంటే, పైలట్ ఏవియేషన్ రూల్స్ వప్పుకోవు ఇలాంటిచోట దింపడానికి అని అంటే, నేను సి. ఎమ్. గా ఆర్డర్ వేస్తున్నాను దింపు అని చెప్పి ప్రజలకోసం అక్కడ దిగారు. హెలికాప్టర్ ఇంతలోను దిగబడిపోయింది,

ప్రజా కార్యక్రమాల పట్ల అటువంటి శ్రద్ధ కలిగిన వ్యక్తి మన మధ్య లేరు. వారు లేని లోటు దేశానికే కాకుండా మన రాష్ట్రానికి ఎంతో ఎక్కువగా ఉంది. కీర్తి శేషులు అంజయ్యగారి సేవలకు గుర్తింపుగా ఒక భవనం నిర్మించాలని కోరుతూ వారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గద్వాల్) :—అధ్యక్షా, గౌరవ సభ్యులు పూజ్యులు అంజయ్యగారి పట్ల వ్యక్తపరిచిన అభిప్రాయాలతో అన్నిటితో నేను ఏకీభవిస్తున్నాను. ఒక విషయం అందరూ జాగ్రత్తగా ఆలోచిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా, తన సాంప్రదాయాన్ని తన స్థాయిని మరవకుండా ఉన్నవారిలో అంజయ్యగారు అగ్రగణ్యులు. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను కూడా ఈ సభలో ఉన్నాను. శాసన సభ్యుడుగా ఉన్నప్పుడు కూడా ఈ సభలో ఉన్నాను. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా మహబూబ్‌నగర్ జిల్లా జూరాల ప్రాజెక్టు విషయంలో ఎన్నో ఇబ్బందులు అడ్డంకులు వస్తే-ప్రాజక్టు ఫౌండేషన్ స్టోన్ వెయ్యాలి అన్నప్పుడు-సుధాకరరెడ్డిగారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు-ఎందరో అధికారులు ఎన్నో అడ్డంకులు కల్పించినా—అంజయ్యగారు ఇది వెనుకబడిన ప్రాంతం, తీవ్రమైన కరువు ప్రాంతం, నేను ఈ పేద ప్రజల నుంచి వచ్చాను, పేద ప్రజల కోసం ఎంతమంది అధికారులు అడ్డం పెట్టినా నేను వప్పుకోను పునాది రాయి వేస్తాను అని చెప్పారు. అది వారి చలవతోనే, వారు వేసిన పునాది రాయితోనే ఈనాడు పెద్ద ప్రాజక్టుగా రూపొందుతోంది. ఆ రోజుల్లో సుందరయ్యగారు ఈ సభలో సభ్యుడిగా ఉండగా అఖిల పక్ష సమావేశంలో నీటి విషయంలో వివాదం వచ్చినప్పుడు అందరికీ నచ్చచెప్పిన విధానం వారి రాజకీయ నీతికి కెపాసిటీకి నిదర్శనం. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ, కృష్ణ నీటి విషయం అఖిల పక్ష సమావేశంలో పరిష్కరించడం వారి ఘనతకు నిదర్శనం. పార్టీ విభేదం లేకుండా ఏ పార్టీ వారితో అయినా ఆయన ఒకే మాదిరిగా ఉండేవారు. అసలు వారి దగ్గిర ప్రతిపక్షాల వారే ఎక్కువగా ఉండే వారు. వారూ ప్రజలే, మనమూ ప్రజలమే, అందరం ప్రజలమే అనేవారు. ఈ సభలో ఎంతో ఉన్నతమైన స్థానాలు అలంకరించిన వారు, అలంకరించని వారు ఎందరికో రాజకీయ జీవితం ప్రసాదించారు ఆయన. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ వి. రంగారావు ( బందరు ) :—అధ్యక్షా, అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను శాసన సభ్యుడిగా ఉన్నాను. పెద్దలు వారి గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా వారి గురించి వివరంగా చెప్పారు. అంజయ్యగారు కపటం లేని మనిషి. కాంగ్రెసు పార్టీ శాసన సభ్యుడిగాను, జనతా పార్టీ శాసన సభ్యుడిగాను కూడా నేను ఉన్నాను. ఆ

సమయంలో ఎన్నో పనులు వారిచేత చేయించుకున్నాను. ఏ పార్టీ నుంచి వచ్చారు అని ఆయన ఎప్పుడూ అడగలేదు. ఎవరు వెళ్ళినా సరే ఆదరంగా మాట్లాడే వారు. ఏమి పని మీద వచ్చారు అని అడిగి తెలుసుకుని ఆ పని చేయడానికి వారు ప్రయత్నించేవారు.

3-50 p.m. వారు సామాన్య మానవులుగా మాతో కలిసి వ్యవహరించినారు. అటువంటి వారిని కోల్పోయినాము. ఆయనకు మనశ్శాంతి కలుగాలని, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— శ్రీ టి. అంజయ్యగారిని తెలియని వారంటు ఉండరు. సామాన్య కార్మికుడుగా తన జీవితాన్ని ప్రారంభించి ఒక పెద్ద రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయ్యాడన్న, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా సేవ చేశాడన్న, అది ఆయన అకుంఠిత దీక్షకు తార్కాణం. ఆయన సేవానిరతికి ఒక మచ్చుతునక. శ్రీ అంజయ్యగారు ప్రజాసేవకే అంకితమై తుది శ్వాల వరకు ప్రజా సేవలో ముఖ్యంగా బడుగు వర్గాల ఉద్ధరణకు ఎంతో కృషి చేశారు.

శ్రీ అంజయ్యగారు మెదక్ జిల్లా, భానూరు గ్రామంలో 1929 సంవత్సరంలో పేద రెడ్డి కుటుంబంలో జన్మించారు. ఆయన 7వ తరగతి చదువుచుండగా "క్విట్ ఇండియా" ఉద్యమం ఆయనను ఆకర్షించింది. చదువుకు స్వస్తి చెప్పి దేశ స్వాతంత్ర్య సమరంలో ఒక యోధుడుగా బాల్యంలోనే ప్రవేశించినారు; ఆయన, నిరుపేదలకు ఆయన, ఆప్త బంధువుగా, చివరి శ్వాస వరకూ వ్యవహరించారు.

శ్రీ అంజయ్యగారు మొట్టమొదటి తడవ శాసన సభకు 1957 లో ఎన్నికయై 1978 వరకు సభ్యుడుగానే ఉన్నారు. వారు రాష్ట్రంలో మంత్రిగాను, ముఖ్య మంత్రిగాను కేంద్రంలో ఇందిరాగాంధీగారి మరియు రాజీవ్ గాంధీగారి ప్రభుత్వములలో కార్మిక మంత్రిగా ఆయన ఎనలేని సేవ చేశారు. శ్రీ అంజయ్య గారు వ్యక్తిగతంగా నాకు మిత్రులు. వారి మరణం నాకు వ్యక్తిగతమైన లోటు.

శ్రీ అంజయ్యగారి మరణం తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri T. Anjaiah, former Chief Minister of Andhra Pradesh and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted NEM CON all the Members standing silence for two minutes.

re : Demise of Sri M. Lakshmana Rao, former Member of A. P. Legislative Assembly.

Minister for Finance (Sri P. Mahendra Nath) :— Sir, I beg to move.—

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri M. Lakshmana Rao. member of Andhra Pradesh Legislasive Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :— Motion moved.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— శ్రీ లక్ష్మణరావుగారు పోలవరం నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నిక అయినారు. వీరు తమ జీవిత కాలంలో సర్పంచ్‌గాను, భూ బట్టాయి సమితి అధ్యక్షుడుగాను ఎంతో సేవ చేయడమే కాకుండా ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనుల సంక్షేమానికి అహోరాత్రిలు కృషి చేసినారు. అటువంటి వారి మరణం పట్ల నేను సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ వారి మనస్సుకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేయాలని కోరుతూ గౌరవ సభ్యులందరూ ఈ తీర్మానాన్ని ఆమోదిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— శ్రీ లక్ష్మణరావుగారు పోలవరం గిరిజన నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నికయినారు. వీరు సర్పంచ్‌గాను, భూ బట్టాయి సమితి అధ్యక్షుడుగాను పని చేసినారు. గిరిజన ఉద్ధరణకు పాటుపడ్డారు. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అధ్యక్షులుగా కూడా పని చేశారు. ఆయన కాకలు తీరిన కార్యకర్త. చిన్నతనంలోనే ప్రజల మన్ననను సంపాదించుకున్న ప్రజా నాయకుడు. ఆయన మరణం మన రాష్ట్రానికి తీరని నష్టం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

The question is:—

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri M. Lakshmana Rao, Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted NEM CON all the Members standing in silence for two minutes.

re : Demise of Sri B. T. Pakkeerappa, Member of A. P. Legislative Assembly.

Minister for Social Welfare, (Smt. Prathibha Bharathi) :—Sir, I beg to move.——

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri B. T. Pakkeerappa, Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :—Motion moved.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—శ్రీ పకీరప్పగారు అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి శాసన సభకు 1985లో అత్యధిక మెజారిటీతో ఎన్నికయినారు. అప్పుడు మా పార్టీ తరఫున వారి విజయం గురించి ప్రచారం చేయడం జరిగింది. ఆయన కార్మికుడుగా తన జీవితాన్ని ప్రారంభించి కార్మికుడుగా వారి తోటి కార్మికులకు, ప్రజలకు యెంతో సేవ చేస్తూ ఉండడమే కాకుండా తన నియోజకవర్గంలో హాస్పిటల్స్ కావాలని కోరడం జరిగింది. వారు లేకపోవడం తీరని నష్టం. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—శ్రీ పకీరప్పగారు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి శాసన సభకు 1985లో యెన్నిక అయినారు. ఆయన కార్మికుడుగా తన జీవితాన్ని ప్రారంభించి కార్మిక నాయకుడుగాను, సాంఘిక కార్యకర్తగాను తన సాటి మానవులకు ఎనలేని సేవ చేసినారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

The question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Pakkeerappa, Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted NEM CON all the Members standing in silence for two minutes.

re : Demise of Sri V. B. Raju, former Member of Andhra Pradesh Legislative Assembly.

Minister for Revenue (Sri Nallapareddy Srinivasul Reddy):—Sir, I beg to move:——

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri V. B. Raju, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :—Motion moved.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, శ్రీ వలూరు బసవ రాజుగారు గుంటూరు జిల్లా బాపట్లలో జన్మించినారు. వీరు 1934 లో ఆంధ్ర ప్రాంతం నుంచి తెలంగాణాకు వచ్చి హైదరాబాదులో సెటిల్ అయినారు. వీరు శ్రీ సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డిగారి మంత్రి వర్గాలలో మంత్రిగా పని చేసి వారి మన్ననలను పొందిన వ్యక్తి. వీరు స్వామి రామానందతీర్థ గారి శిష్యులుగా ఉండి రాజకీయ మేధావి, చాణిక్యులని అనిపించుకున్నారు. వీరు ఎం.ఎల్.ఏ. గా, ఎం. పి. గా, మంత్రిగా, ఆర్.టి.సి. అధ్యక్ష పదవి, ఏ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరీ అనేక పదవులు పొంది సేవ చేసిన వ్యక్తి. నేను కూడా వీరు నిర్వహించిన ఆర్.టి.సి. అధ్యక్షుడుగా, రెవెన్యూ మంత్రిగా యీ రెండు పదవులను నిర్వహించి వీరి సిద్ధాంతాన్ని అనుసరించాలని ప్రయత్నించడం జరిగింది. శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారు ఒక మహా వ్యక్తి. అసెంబ్లీ ఎన్నికలలో తన మీద పోటీచేసిన ప్రతి ఒకరిని 6 సంవత్సరాలు డిబార్ చేయించినారు. అందులో శ్రీ వి. బి. రాజుగారు ఒకరు. అప్పుడు వీరు రాజకీయంలోకి 6 సంవత్సరాలు అజ్ఞాతవాసం పొందినారు. శాసన సభ్యత్వము పోయినతరువాత ఆయనకు ఆర్. టి. సి. చైర్మను పదవి యిచ్చారు. 4-00 p.m. అప్పుడే ఆర్. టి. సి. ప్రారంభదశలో ఉంది. ఆ సమయంలో ఆయన ఎంతో చాకచక్యముగా పని చేసి ఈ సంస్థను ఆయన పైకి తీసుకుని వచ్చారు. 1956 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అంతకు పూర్వము కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రము హైదరాబాదు రాజధానిగా హైదరాబాదు రాష్ట్రాలు వేరువేరుగా వుంటూ ఉంటే ఆ సమయంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలి అని ఆలోచన చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ అవతరణ జరగడము, ఆ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డిగారు అయ్యారు అంటే అది వి. బి. రాజుగారి చాకచక్యము, ఆయన చొరవ, ఆయన ప్రభావ ముతో అయినదని, తెలంగాణా ప్రాంతము నుంచి సహాయ సహకారాలు అంద చేశారని నేను మనవి చేస్తున్నాను. రాజకీయాలలో క్రొత్త సూత్రాలు, ఎవరికి తెలియనివి వారు బయట పెట్టినారు. వారితో నేను అనేక సార్లు చర్చించాను. నేను అప్పుడు చిన్న వయస్సులో ఉన్నటువంటివాడిని. ఆయన కొన్ని విషయాలు చెబుతూ ఉండేవారు. Latest enemy is the worst enemy in the polities. ముందు శత్రువుకంటె యిటీవల శత్రువే ప్రబల శత్రువని ఆయనే ఎక్కువ శత్రువని ఆయన చాటిచెప్పిన సూత్రము. రాజకీయాలలో మిత్రృత్వము, శత్రృత్వము శాశ్వతం కాదని చాటి చెప్పిన మనిషి ఆయన,

There are no permanent enemics and no permanent friends in the politics. వందేమాతరం రామచంద్రారావు గారు ఈయన మీద కోర్టుకు వెళ్ళి గెలిచినప్పుడు, ఈయన శాసన సభ్యత్వము పోయినప్పుడు, ఆయనకు ఆర్. టి. సి. చైర్మను పదవిని కట్టబెట్టారు. ఆయన ఆర్. టి. సి. చైర్మనుగా ఉన్నప్పుడు వారు నెల్లూరులో టౌను హాలులో మాట్లాడుతూ చిన్నప్పటినుంచి కార్యకర్తగా, సర్పంచుగా, ఎంతో సేవచేస్తూ కష్టపడి నేను 30, 35 సంవత్సరాలు చేసిన తరువాత నేను మంత్రిపదవి అలంకరించాను, కాని అది ఉన్నట్టుండి ఊడిపోయింది. దానివలన నామనస్సు ఎంతో చివుక్కుమంది. అని ఆ బాధ ఎంతో వర్ణనాతీతం అని ఆయన చెప్పడం జరిగింది. నాకు మూడు సార్లు మంత్రి పదవిపోయి మూడు సార్లు వచ్చింది. కాని నా మనస్సు ఏమి బాధపడలేదు. ఆయన కాంగ్రెసు పార్టీ చీలికను గురించి మాట్లాడుతూ నేషనల్ కాంగ్రెసు-కాంగ్రెసు-ఐ, కాంగ్రెసు-జె, కాంగ్రెసు-యస్ అని ఈ విధముగా తునాతునకలై పోయింది అని చెప్పారు. వ్యక్తుల పేరుతో పార్టీలు వెలుస్తున్నాయి. ఆయనకు పదవులు పోయినా పార్టీ మార్చకుండా చివరవరకు కాంగ్రెసు-యస్‌ను అంటిపెట్టుకుని ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉండినటువంటి గొప్ప వ్యక్తి, ఆయన మహా మేధావి. సంపన్నుడు. ఆయన అపర చాణుక్యుడు. ఆయన చనిపోవడం అనేది ఆంధ్ర రాష్ట్రానికేకాదు, భారతదేశానికి తీరని లోటు అని మనవి చేస్తున్నాను. నా విచారాన్ని వ్యక్తపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతిని అందచేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—అధ్యక్షా, కీర్తిశేషులు వి. బి. రాజుగారు—మన రాష్ట్రములో ఆయన మహా మేధావి. యిందాక శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లుగా—ఆయన బాపట్లలో పుట్టి తెలంగాణా ప్రాంతానికి వచ్చి తెలంగాణా యొక్క రాజకీయాలలో ఇమిడిపోయినటువంటి మనిషి అని ఆయన రుజువు పరచుకున్న వ్యక్తి, రెండుసార్లు మా మెదక్ జిల్లా సిద్దిపేట నుంచి శాసనసభ్యులుగా ఎన్నిక అయ్యారు. ఒకసారి శాసన సభ్యత్వానికి రాజీనామా యిచ్చి రాజ్యసభకు ఎన్నిక అయ్యారు. విశాలాంధ్ర స్థాపించడములో ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు మాకు తెలుసు. అప్పుడు మేము విద్యార్థి దశలో ఉన్నాము. అప్పటి పరిస్థితులు వారికి ఏమాత్రము అనుకూలంగా లేవు. అనుకూలంగా లేని పరిస్థితులలో కూడా ఆయన ధైర్యముగా పరిస్థితులను ఎదుర్కొన్న మహా వ్యక్తి ఆయన. సంజీవరెడ్డిగారు తొలి ముఖ్యమంత్రి కావడానికి తెలంగాణా నుంచి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి శ్రీ వి.బి. రాజు గారు. వెలోడి కేబినెట్‌లో మొట్టమొదటి సారిగా మంత్రి అయినప్పుడు వి. బి. రాజుగారు అంటే తెలంగాణా ప్రాంతములో పరిచయము గాని, గుర్తుగాని లేదు. మంత్రి అయినాకనే ఆయన గురించి తెలిసినది. లేబరు మినిష్టరుగా, పంచాయతీరాజ్ మినిష్టరుగా పని చేశారు. ఆయన ఎప్పుడూ ఆలోచిస్తూ ఉండేవారు, ఆయన ఫిలాసఫరు, పొలిటీషియను, ఆయన కొన్ని విషయాలు

ఆలోచించి వాటిని ఇంప్లిమెంటు చేసినటువంటి వ్యక్తి, ఆయన నేషనల్ కాంగ్రెసులో చాలా కాలము గడిపినా చివరవరకు కాంగ్రెసు యస్ ను వదలి పెట్టకుండా ఆయన పార్టీలో ఒక్కడే ఉన్నా ఒక సిద్ధాంతం మీద నడిచి నటువంటి వ్యక్తి శ్రీ వి. బి. రాజు గారు. ఫిలాసఫీ మీద థీరీస్, సలహాలు, ఐడియాస్ చెప్పి యితరులకు లాభము చేకూర్చే సామర్థ్యము గల అపర చాణుక్యుడు ఆయన. ఆయన చనిపోవడం రాష్ట్రానికి ఎంతో తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియపరుస్తూ శలవు తీసుకొంటున్నాను.

*శ్రీ యన్. రాఘవరెడ్డి—అధ్యక్షా, శ్రీ వి బి. రాజు గారు ఒక మంచి మేధావి. స్వాతంత్ర్యము పోరాటము నుంచి అన్ని పోరాటాలలో పాలుపంచు కున్న వ్యక్తి ఆయన మన రాష్ట్రాన్ని ముక్కలు చేయాలని తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్న రోజులలో రాష్ట్ర సమైక్యత కోసము పాటుపడ్డ యోధుడు. వారితో నాకు చాలా కాలము కలసి పనిచేసే భాగ్యం కలిగింది ఫజలాలీ కమీషను వచ్చినప్పుడు చాలా తీవ్రంగా తెలంగాణా వాదాన్ని తీసుకుని వస్తున్న సందర్భములో విశాలాంధ్ర కావాలని మేము రాజుగారు 40, 50 మీటింగులు పెట్టారు ఆయన. విశాలాంధ్ర కొరకు శ్రీ శ్రీ గారి అధ్యక్షతన ఎక్సిబిషన్ గ్రౌండులో 4-10 p.m. సదస్సును జరిపాము. కలిసి పోరాడినపుడు వివాదాలు చెలరేగినపుడు. ఆ గొడవల సంధర్భములో రాజుగారు దెబ్బలు కూడా తిన్నారు పోలీసు వారిచే. వాటిని కూడా వారు లెక్కచేయక రాష్ట్ర సమైక్యత కొరకు పాటుపడి, తెలుగు ప్రజలందరూ ఒకటి కావాలని గట్టిపట్టు పట్టారు. వారు మంత్రి పదవిలో వున్నప్పుడు నేను వారిని ప్రత్యక్షంగా చూచాను. ఉదయం టిఫిన్ తీసుకొని సెక్రటేరియట్ కు వెళ్ళి సాయంత్రము 8 గంటల వరకు అక్కడే ఉండి, ప్రతి ఫయిలు క్షుణ్ణంగా చూచి చర్యలు గైకొనడం గమనించాను. ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లు కూడా భయపడేవారు; అడ్మినిస్ట్రేషన్ చక్కగా నడిపేవారు. ఆ విధంగా వారు పరిపాలనా దక్షుడుగా పేరు తెచ్చుకున్నారు. అదేవిధంగా, తెలంగాణా విభజనవాదం తలెత్తినపుడు, రాజు గారు ఇంటిగ్రేషన్ కొరకు ఎన్నోవిధాలుగా కృషి సలిపి. రాష్ట్రాభివృద్ధికి సేవ చేశారు. అటువంటి వ్యక్తి లేని లోటు భర్తీ చేయలేనటువంటిదని మా పార్టీ భావిస్తున్నది. రాజు గారు ప్రజాతంత్ర ప్రజా స్వామ్యవాదిగా మా పార్టీ భావిస్తున్నది. వారి మరణానికి మా పార్టీ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియ జేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, వి.బి. రాజు గారు—వారు ఒక విధంగా చెప్పాలంటే అంజయ్య గారి వలె; అంజయ్య గారిది ఒక పద్ధతి అయితే, వి.బి. రాజు గారిది మరొక పద్ధతి. వారు స్వాతంత్ర్యము రాకమునుపు నుండి మరణించేవరకు కూడా రాష్ట్ర రాజకీయాలలో ఎనలేని కృషి సల్పి, ఒక ప్రత్యేక

మైన సమర్థతను సంపాదించుకొన్న వ్యక్తి వారు. వారు సహకార మంత్రిగా, ఆర్.టి.సి. చైర్మన్‌గాను, సెంట్రల్‌లో, స్టేట్‌లో పదవిలో వున్నపుడు, అన్ని సందర్భాలలో వారితో నాకు సన్నిహిత సంబంధము కలిగింది. ఆయన పరిపూర్ణమైన ప్రజాస్వామ్య వాది. ప్రజాస్వామ్య సిద్ధాంతాలను వేటినైతే మన రాజ్యాంగము నిర్మించుకొన్నదో, వాటి విలువలను రాజు గారు పరిరక్షించుకొంటూ, దేశ సమైక్యతను కాపాడుకొంటూ రాష్ట్రాన్ని విశాలాంధ్రగా రూపొందుటకు, రాష్ట్రము ముక్కచెక్కలు చీలిక రాకుండా, గట్టి కొండ రాయిలా ధైర్యంగా సమస్యలను వచ్చినపుడు వాటిని ఎదుర్కొన్నారు. ప్రజాస్వామ్యవాదిగా నిజంగా వారు రాష్ట్ర రాజకీయాలలో ప్రతిభావంతులుగా పేరొందారు. రాజకీయ సిద్ధాంతాలపై వారు ఒక్కొక్కసారి "నేను చెప్పిన సిద్ధాంతాలు అమలు కాలేదే, నేను కలలు కన్న పార్టీ పైకి రాలేదే" అని వారు అనేక సందర్భాలలో మాతో భిన్నాభిప్రాయాలు వున్నప్పటికీ కూడా చెపుతూ వచ్చేవారు. వారి అభిప్రాయంతో మేము ఒప్పుకోవడం కూడా జరిగింది. ప్రజాస్వామ్యవాదిగా వారు వాస్తవాన్ని గమనించి వాటిని అర్థం చేసుకొని, వాస్తవ పరిస్థితిని మార్గంలో పెట్టటానికి ప్రయత్నించే వారు. వారి మరణం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాను మా పార్టీ తరపున.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, కీ.శే. వి. బి. రాజుగారి మృతి పట్ల మా పార్టీ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నది. రాజుగారితో నాకు సన్నిహిత సంబంధముగా వుండే అవకాశము కలిగింది. ఈ సందర్భముగా ఒక విషయము చెప్పదలచుకొన్నాను. ఈ రాష్ట్రములో తెలంగాణా ఏజిటేషన్ వచ్చిన చివరికాలంలో రాష్ట్రములోని పరిస్థితి అస్తవ్యస్తంగా వుండింది. అపుడు మేము విద్యార్థులుగా వున్నాము. ఇంటిగ్రేషన్ కొరకు మేము చాలా సమర్థించాము. అపుడు వి. బి. రాజుగారి దగ్గరకు మేము పోయాము. ఇంటిగ్రేషనిస్టుగా మేము వారికి చేయగలిగినంత సహాయము చేశాము. మొదట వారిని చూస్తే వారు ఇంటిగ్రేషనిస్టా లేక సపరేటిస్టా అనే మీమాంస మాలో కలిగింది. కాని ఏజిటేషన్ తక్కువ అయినప్పుడు వారు సమైక్యతావాదియని మాకు బోధపడింది. జనతాపార్టీ తరపున నాకు పార్లమెంటులో సీటు వచ్చినప్పుడు, అపుడు వారు అక్కడ ఎం. పి. గా వున్నప్పుడు, నేను వారితో కలిసే అవకాశం కలిగింది. రాజకీయ సమస్యలు ఎదురయినప్పుడు, రాజకీయవాదులతో ఏదో విధంగా చర్చించి, వారు సమస్యను పరిష్కరించేడివారు. వారు మాతో అనేవారు "మాకు ప్రతిపక్షాలతో బాధలేదుగాని, మా కాంగ్రెసు పార్టీనుండి పోయి వేరే పార్టీలో చేరినవారే మాకు ప్రథమ శత్రువులుగా తయారయినారు" అని ఉదహరిస్తూ చెప్పారు. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ నాయని నర్సింహారెడ్డి:— అధ్యక్షా, కీ. శే. వి. బి. రాజుగారు ప్రజాస్వామ్యవాది. సమస్యను క్షుణ్ణంగా అర్థము చేసుకొని ప్రజలకు సేవచేస్తూ, సమైక్యతా వాదిగా, రాష్ట్రములో తెలుగు ప్రజలకు ఎనలేని కృషి చేశారు. ఏ విధంగానయినా రాజకీయ రంగంలో వారు లేకపోవడం రాష్ట్రానికి తీరని లోటు. అది భర్తీ చేయడం కష్టం. వారి మరణం పట్ల మా సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి మా సంతాపాన్ని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని కోరుతు సెలవు తీసుకొంటున్నాను.

شری محمد امان اللہ خان :- شری وی - بی - راجو صاحب نے آندھرا پردیش کو متحد کرنے کے لئے بڑی قربانیاں دی ہیں اور ایک اچھے سیاستدان بھی تھے - انہوں نے نہ صرف آندھرا پردیش کے لئے ہی نہیں بلکہ ہندوستان کے لئے بھی بہت زبردست کام کئے ہیں - میں اور میری پارٹی کی جانب سے انھیں اور انکے افراد خاندان کو تعزیت پیش کرتا ہوں -

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, కీ. శే. వి. బి. రాజుగారు ప్రముఖ జాతీయవాది. తెలుగు జాతి సమైక్యత కొరకు ఎనలేని కృషి సల్పినవారు. పదవులు లేవాయె అనే బాధతో వుండేవారు కాదు పదవి కొరకు అడ్డుత్రోవలు తొక్కేడివారు కారు. తాను నమ్ముకొన్న సిద్ధాంతాల కొరకయి కృషి సల్పి, ఆ సిద్ధాంతాల ఆచరణ కొరకు నిజాయితీగా పని చేసే వ్యక్తి. చివరకు మానవజాతి యొక్క అభ్యున్నతి, వారి పురోభివృద్ధి పెట్టుబడిదారి భూస్వామ్య వ్యవస్థలో జరుగదని, అది సోషలిజంలోనే గాంధేయ సిద్ధాంతములో జరుగవలసిందేనని అనెడివారు. ఆ విధంగా వారు సోషలిజానికి అనుకూలంగా మారిన వ్యక్తి. వారు రాజకీయ దురంధరుడు. వారి అకాల మరణం రాజకీయ వ్యవస్థకు పెద్ద నష్టము. వారి మరణానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

Mrs. Marjorie M. Godfrey (Nominated):-Sir, In the death of Sri V. B. Raju, our State has lost a great politician. He was a great politician and he was very cordial. Whenever I went to him with a problem, he had given me much courage and strength and ready to solve the problem. 4-20 p.m.

I convey my heart felt condolences to the members of the bereaved family.

మిస్టర్ స్పీకర్ :— కార్మిక నాయకుడుగాను, శాసన సభ్యుడుగాను, మంత్రిగాను రాష్ట్రానికి ఎంతో సేవ చేశారు; శ్రీ వి. బి. రాజుగారు, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గాలలో ఆయన పని చేశారు. పార్ల

మెంటు సభ్యులుగా కూడా సేవ చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

Mr. Speaker:—The question is :—

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri V. B. Raju, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted NEM CON all the Members standing in silence for two minutes.

Mr. Speaker :—Now the House is ajourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 4-23 p.m. to meet again at 8-30 a.m. on Tuesday the 6th January, 1987)